క్లుప్తంగా

మృతులకు తాటిపర్తి నివాళి



నివాళులర్పిస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: మండలంలో మృతి చెందిన ఇద్దరి కుటుంబాలను వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్ద బోయలపల్లె గ్రామానికి చెందిన ఆరికట్ల రమణయ్య, గుండెపోటుతో మృతి చెందిన ఎనిబెర ఏసు మృతదేహాలకు ఆయన పూలమాల వేసి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్త పరిచి ఆర్థిక సాయం అందజేశారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఆయా ప్రాంతాల నాయకులు ఉన్నారు.

134 మందికి రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేత



తర్లుపాడులో లబ్ధిదారుకు పట్టాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

తర్లుపాడు: నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా తర్లుపాడు జగనన్న లేఅవుట్‌లో 134 మంది లబ్ధిదారులకు సర్పంచ్ పి.వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ చేతులమీదుగా అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం 40 లక్షల రూపాయలు వెచ్చించి 4 ఎకరాల స్థలం కొనుగోలుచేసి పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. వీఆర్‌ఓ విజయభాస్కర్‌రెడ్డి, పీఎస్ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

పీపీ నాయక్‌ను సన్మానించిన ఏజీ శ్రీరామ్



ఏజీ శ్రీరామ్, సుదర్శన్‌రెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న నాయక్

మార్కాపురం: మార్కాపురంలోని జిల్లా ఆరో అదనపు న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్.బాలూనాయక్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ శ్రీరామ్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇటీవల విజయవాడలో రాష్ట్ర స్థాయి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు బాలూనాయక్ ప్రతిభ అవార్డు అందుకున్నారు. మార్కాపురం పట్టణానికి చెందిన పలువురు న్యాయవాదులు బాలూనాయక్‌ను అభినందించారు.

ఉపాధ్యాయినులకు సన్మానం

కురిచేడు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని బోధనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయినులకు గురువారం సన్మానం చేశారు. హెచ్‌ఎం పాపారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఉపాధ్యాయినులను, శానిటేషన్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

పేదల కష్టాలు తీర్చేందుకే నవరత్నాలు

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: రాష్ట్రంలో పేదల కష్టాలు తొలగించేందుకే సీఎం వైఎస్ జగన్ నవరత్నాలు పథకాలు అమలు చేశారని వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. గురువారం మార్కాపురం పట్టణంలోని ద్వారకా బజారులో జగనన్న కాలనీ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.., సీఎం వైఎస్ జగన్ ఆదేశం మేరకే తాను మార్కాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నానని, నిండు మనసుతో దీవించాలని కోరారు. చంద్రబాబు మోసపు హామీలను నమ్మితే మరోమారు మోసపోవడం ఖాయమన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన జగనన్న కావాలో.. హామీలిచ్చి మరిచిపోయే చంద్రబాబు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. మార్కాపురంలో తనను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కమిషనర్ కిరణ్, కౌన్సిలర్లు హర్షిత, రంగలక్ష్మీ, అమీరుల్లాఖాన్, షెక్షావలి, చంద్ర, రోజ్‌లిడియా, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, వనజాక్షి చెన్నారెడ్డి, పార్టీ నేతలు బొగ్గరపు శేషయ్య, గుంటక వెంకటరెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఆసీఫ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ఉచితంగా కార్పొరేట్ వైద్యం

మార్కాపురం: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదప్రజలందరికీ ఉచిత కార్పొరేట్ వైద్యం అందుతోందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. గురువారం 16వ వార్డు 10వ సచివాలయం పరిధిలోని మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పాల్గొని మందులు అందించారు. ఆరోగ్య శ్రీపై సందేహాలు ఉంటే వార్డు సచివాలయం లేదా ఆరోగ్యమిత్రను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట పార్టీ నేతలు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మార్కాపురం రూరల్: పట్టణంలోని 19వ సచివాలయం పరిధిలో నివాసం ఉంటున్న కె.శ్రీనివాసరెడ్డికి 1.60 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం ఎమ్మెల్యే అన్నా రాంబాబు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణారెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మార్కాపురం టౌన్: పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. గురువారం ధ్వజారోహణ నిర్వహించారు. ఈఓ చెన్నకేశవరెడ్డి, చైర్మన్ కేశవశర్మ, ధర్మకర్తలు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివరాత్రి రోజైన శుక్రవారం రాత్రి 8 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం, గ్రామోత్సవం నిర్వహిస్తారు. 9వ తేదీ ఉదయం 7 గంటలకు కల్యాణోత్సవం, సాయంత్రం నంది వాహనంపై స్వామివారి అలంకారం, ఉత్సవం, 10న గజ వాహనంపై సార్వభౌమ అలంకారం, 11న రావణాసుర వాహనంపై నటరాజ శివతాండవం, 12న భృంగీశ్వర వాహనం, 13న రథోత్సవం, 14న పూర్ణాహుతి, 15న తెప్పోత్సవంనిర్వహిస్తామని కేశవశర్మ తెలిపారు.

పొదిలి రూరల్: మహాశివరాత్రి సందర్భంగా పొదిలిలోని పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి ఆలయంలో అన్నిఏర్పాట్లు చేశారు.గురువారం స్వామివారు పార్వతీ పరమేశ్వర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.కళ్యాణం సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. నిర్మమహేశ్వర స్వామి రథోత్సవ ఏర్పాట్లపై అధికారులు, పాలకమండలి సభ్యులతో దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్ గురువారం చర్చించారు. తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ద్విచక్ర వాహనాలను ఆలయానికి దూరంగా పార్కింగ్ చేయించాలని చెప్పారు. ఆయన వెంట ఈఓ శ్రీనివాసరావు, చైర్మన్ యక్కలి శేషగిరిరావు, సీఐ మల్లికార్జునరావు, ఎస్సై రామకోటయ్య తదితరులు ఉన్నారు.



మార్కండేశ్వరాలయంలో అంకురార్పణ, ధ్వజారోహణ పూజలు

గిద్దలూరు రూరల్: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని పలు శైవాలయాలను నిర్వాహకులు ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. పట్టణంలోని శ్రీపాతాళనాగేశ్వరస్వామి ఆలయం, ముండ్లపాడు గ్రామంలోని భీమశంకర్ ఆలయం, పాపులవీడు, కె.ఎస్.పల్లె సమీపంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు ఏర్పాటు చేశారు. గిద్దలూరు నియోజకవర్గం దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో కె.ఎస్.పల్లె ఎగువ భీమలింగేశ్వరస్వామి ఆలయం వద్ద 6 పళ్ల విభాగం ఎడ్లకు బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఉదయం వెంకటేశ్వరస్వామి కల్యాణం రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు.



ముక్తీశ్వరక్షేత్రం

బేస్తవారిపేట: మండలంలోని శైవక్షేత్రాలు శివరాత్రి సందర్భంగా ముస్తాబు చేశారు. మండలంలోని మోక్షగుండం ముక్తీశ్వరస్వామి, పిటికాయగుళ్ల పిరికేశ్వర స్వామి, ఒందుంట్ల బృగుమహేశ్వరస్వామి, కోనపల్లె, సోమవారిపేట గ్రామాల్లో శివాలయాలను ప్రత్యేకంగా అలంకరించి శివరాత్రి పర్వదినానికి సిద్ధం చేశారు. మండలంలోని మోక్షగుండం ముక్తీశ్వరస్వామి భక్తుల కోర్కెలను తీరుస్తాడని నమ్మకం. మోక్షగుండానికి రెండు కిలోమీటర్ల దూరంలోని తూర్పుకొండ లోయలో క్షేత్రం ఉంది. నలువైపులా కొండలు, పచ్చని చెట్లు, కోనేరులతో అన్ని కాలాల్లో ఆహ్లాదకర వాతావరణం ఉండటం ఈ ముక్తీశ్వర క్షేత్రం ప్రత్యేకత. కొండపై ఉన్న కొలనుల్లో మండు వేసవిలో కూడా సంవృద్ధిగా నీరు ఉంటుంది. పరశురాముడు తన తండ్రి జమదగ్ని ఆజ్ఞతో తల్లి రేణుకాదేవిని హతమార్చి పాప పరిహారం కోసం ఇక్కడ గుడిలో శివలింగాన్ని పూజించి ముక్తి పొందాడని ప్రతీతి కలదు. అందుకే ఈ క్షేత్రానికి ముక్తీశ్వర క్షేత్రమని పేరొచ్చినట్లు చెబుతారు.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం కృషి చేయాలి

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

రాచర్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని అకవీడు, ఆరవీటికోట గ్రామాల్లో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణతో కలిసి గురువారం పర్యటించారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో గిద్దలూరు అసెంబ్లీ నియోజవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆకవీడు గ్రామంలోని బచ్చిగారి లింగన్న, మాజీ సర్పంచ్‌లు సూర పాండురంగారెడ్డి, బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పోతిరెడ్డి విమలాదేవి, దుర్గా రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ పుల్లారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు పోతిరెడ్డి శంకర్‌రెడ్డి, కోత్తూరు, ఆరవీటికోట గ్రామాలకు చెందిన సూర సాయిరెడ్డి, రెడ్డి వెంకట రంగారెడ్డి, బొల్లవరం వేమారెడ్డి తదితర ముఖ్య నాయకులతో కలిసి వచ్చే ఎన్నికల్లో తనను సహకరించాలని కోరారు. ఆకవీడు సర్పంచ్ తలపాటి దేవదానం, ఎంపీటీసీ నందం రవి, చోళ్లవీడు మాజీ సర్పంచ్ ముత్యాల మధూసూదన్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వివిధ గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులతో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

సిద్ధం సభను విజయవంతం చేద్దాం

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మేదరమెట్ల వద్ద ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న సిద్ధం సభను విజయవంతం చేద్దామని ఆ పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి, దెందులూరు, అనంతపురం జిల్లా రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభలకు వచ్చిన ప్రజాస్పందనను చూసి ప్రతిపక్షాలకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. వాటికంటే మిన్నగా బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఏర్పాటు చేస్తున్న సిద్ధం శంఖారావ సభకు పార్టీ శ్రేణులంతా కదిలి రావాలని కోరారు.

మహా శివరాత్రి శుభాకాంక్షలు

దర్శి: దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రజాప్రతినిధులు, అధికారులు, విశ్రాంత ఉద్యోగులు, అభిమానులు, ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. గంగా పార్వతీ దేవి సమేత మహాశివుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషాలతో ఉండాలన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి



ఇంటింటా ప్రచారం చేస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తనయుడు కృష్ణ చైతన్య కోరారు. గురువారం రెండో రోజు పొదిలి విశ్వనాథపురంలోని బ్యాంక్‌కాలనీ, ఉడుముల శ్రీనివాసరెడ్డి వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ నేతలు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేపీ రమణారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, యక్కలి శేషగిరిరావు, నరసింహారావు, సాయి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



శివప్రసాదరెడ్డి, వెంకాయమ్మలకు గజమాల వేస్తున్న గ్రామస్తులు

కురిచేడు: గడిచిన ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోరారు. రాజకీయ చరిత్రలో ఎన్నికల హామీలను నెరవేర్చి ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని నిరూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఆయన గురువారం రాత్రి మండలంలోని ఆవులమంద, కొత్తూరు గ్రామాల్లో పర్యటించారు. జిల్లా పరిషత్ నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు మినరల్ వాటర్‌ప్లాంట్లను ప్రారంభించారు. ప్రభుత్వం నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను ఆయన ప్రారంభించారు. వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలకు ప్రజలు క్రేన్ సహాయంతో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం కన్వీనరు షేక్ సైదా, కల్లూరు, పడమరనాయుడుపాలెం, పడమర గంగవరం సర్పంచ్‌లు నక్కా రామకృష్ణ, బొమ్మనబోయిన మహేష్, కాసు భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

బేస్తవారిపేట: మేదరమెట్ల హైవే వద్ద మార్చి 10న జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశం హాలులో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. వైఎస్సార్ సీపీ కుటుంబంలో చిన్న చిన్న బేదాభిప్రాయాలను చర్చించుకునే సమయం కాదని, ప్రతి కార్యకర్తకు, నాయకుడికి అండగా ఉంటానని తెలిపారు. అందరిని కలుపుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఎక్కువ సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చరిత్రలో నిలిచిపోయేలా పార్టీ అధినాయకత్వం సిద్ధం సభను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, మండల ఉపాధ్యక్షులు డి. ఖాజామీయా, గుంటి స్వప్న, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మాచర్ల కాశిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీపీఎస్‌పీ శర్మ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 10వ తేదీన నిర్వహించబోయే సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలను తరలించాల్సిన బాధ్యత ఆయా ప్రాంతాల నాయకులపై ఉందన్నారు. అదనంగా వాహనాలు కావాలంటే ముందుగా సమాచారం ఇవ్వాలని, అప్పటికప్పుడు వాహనాల కోసం ప్రయత్నించి కార్యకర్తలను నిరుత్సాహ పరచవద్దన్నారు. సిద్ధం సభకు తరలి వెళ్లే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత తమ అందరిపై ఉందన్నారు. జగనన్న అభిమానులు అందరూ సిద్ధం సభకు హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయ భాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కందుల సత్యనారాయణ, జయరావు, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, కె.వెంకటేశ్వర రెడ్డి, మెడబలిమి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మహిళలను సన్మానిస్తున్న నిర్వాహకులు



మహిళలకు బహుమతులు అందిస్తున్న వనజాక్షి, భాగ్యలక్ష్మి

గిద్దలూరు రూరల్: మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడుతారో అక్కడ సకల శుభాలు సంతరించుకుంటాయన్నారు. ఈ సందర్భంగా సమాజంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్న మహిళలకు మాతృసంస్థ నిర్వాహకులు సన్మానం చేశారు. విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, అమ్మ ఆశ్రమం నిర్వాహకురాలు తిరుపతమ్మ, మహిళా నాయకులు పిడతల భాగ్యలక్ష్మమ్మ, సుయాజ్ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: మహిళలకు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది పి.జ్యోతి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సీడీపీఓ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, న్యాయవాదులు పోలయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.

మహిళాభివృద్ధే ప్రగతికి మూలం

మార్కాపురం: మహిళల అభివృద్ధే ప్రగతికి మూలమని మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయంలో గురువారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, నూకాని సుజాత, మల్లేశ్వరీ, చంద్రకళ, సుధారాణి, దేవిశెట్టి దుర్గ, ఊటుకూరి భాగ్యలక్ష్మి, దివ్యతేజ తదితరులు పాల్గొన్నారు.

65 మంది వాల్మీకులు

వైఎస్సార్ సీపీలో చేరిక



తాటిపర్తి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన వాల్మీకులు

పెద్దదోర్నాల: మండల కేంద్రం సుందరయ్య కాలనీలోని వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన 65 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో వారు పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన మండ్లా గాలీబు, గోసుల శ్రీను, నలబోతుల చిన్న వీరయ్య, బోగెం వెంకటేశ్వర్లు, పిక్కిలి కోటయ్య తదితరులు మాట్లాడుతూ తాము వైఎస్సార్ సీపీకి ఎల్లవేళలా వెన్నంటే ఉంటామని ప్రకటించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, బాలకాశయ్య, చంద్రకాంత్‌నాయక్ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సేవలు అభినందనీయం

దర్శి: ఆశా కార్యకర్తల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ అధ్యక్షుడు తమ్మవరపు ఫణిబాబు అన్నారు. స్థానిక వైఎస్సార్ ఫార్మసీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆశా కార్యకర్తలకు రూ.30 వేల విలువైన చీరలు, మిఠాయిలు అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. సంఘ సేవకుడు జీవీ రత్నం, వైద్యులు తాటికొండ గీతాపద్మ, మారెళ్ల కాశీ చేతన్, చార్టెడ్ సెక్రటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తా, జిల్లా అడిషన్ క్యాబినెట్ సెక్రటరీ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, క్లబ్ గైడింగ్ బూదాటి ఆంజనేయులు, సభ్యులు పి.కృష్ణారెడ్డి, పెద్ద నరసారెడ్డి, చింతా తిరుపతిరెడ్డి, ధనిరెడ్డి వెంకటరెడ్డి, గిరి, శ్రీనివాసరెడ్డి, ఖాసీంసాహెబ్ పాల్గొన్నారు.